AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం



www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
ఆదివారం 20, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 177 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily









## ప్రపంచంతోనే
# మన పోటీ

- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సిఎం రేవంత్



అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

వార్త 2లో

## గుజరాత్‌లో బిజెపిని
# ఓడించి తీరుతాం

- కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
- మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



వార్త 2లో



## చర్యలు అందరిపైనా.. తనపైనేనా
### మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

పేజీ 2లో

## ధాన్యం కొనుగోళ్లు
# సజావుగా సాగాలి

### కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.




## మంత్రులకు తప్పిన ప్రమాదం

**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి :**

మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.




## నాన్న లేకున్నా..
# అమ్మ కష్టపడి చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు

పేజీ 2లో

ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు.



# మరోమారు హైడ్రా దూకుడు

- ఏపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

వార్త 2లో




## సమతుల ఆహారం.. వ్యాయామం ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

పేజీ 2లో

## బిజెపితో
# లోపాయకారి ఒప్పందం

### కేటీఆర్‌పై మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ కార్యాచరణ ఒకేలా ఉంటోందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీ-ఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు.



# చర్యలు అందరిపైనా..తనపైనేనా

## మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

## ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత

## మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇంది రమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాథుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

## కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం

## మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్

**అహ్మదాబాద్, అక్షిత ప్రతినిధి :**

: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

## మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి

## ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి

## సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రపంచంతోనే మన పోటీ

## ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి

## మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు

## జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

## అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

## భావోద్వేగానికి గురైన హరీష్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**






ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సమతుల ఆహారం..వ్యాయామం ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

## వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.



# పేటీఎం ద్వారా బిజినెస్ లావాదేవీలు నడుపుతున్నారా

## అవసరం లేకపోతే డీ- ఆక్టివేట్ చేసుకోండి సిబిల్ సమస్య రావచ్చు

**వరంగల్, అక్షిత బ్యూరో:**




తస్మాత్ జాగ్రత్త పేటీఎం ద్వారా బిజినెస్ చేస్తున్నవారికి ఒక హెచ్చరిక బిజినెస్ కోసం పేటీఎం నుంచి వస్తున్న సర్వీస్ పర్సన్స్ వ్యాపారం ప్రారంభించే ముందు పేటీఎం లావాదేవీలు నడిపించేముందు మీ వివరాలన్నీ సేకరిస్తారు మీ బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు పాన్ కార్డ్ అడ్రస్ ప్రూఫ్ వ్యాపార ప్రాంతం అన్నీ కూడా తీసుకున్న పిదప పేటీఎంకు లింకు చేస్తూ ఒక సౌండ్ బాక్స్ కూడా ఇస్తూ ఉంటారు.నెలకు ఇంత రెంటల్ వాడిన వాడకున్న చార్జి చేస్తారు. అవసరం ఉన్నవారికి. అయితే ఏదైనా సమస్య తలెత్తి వ్యాపారం మారినప్పుడు లేదా సదరు వ్యాపారం చేస్తున్నటువంటి వ్యక్తి వ్యాపారం బందు చేసినప్పుడు ఆయా పేటీఎం లావాదేవీలు నడిపించలేకపోయినప్పుడు దాని రెంటల్ చార్జెస్ పడుతూనే ఉంటాయి మనము వ్యాపారం చేయడం లేదు కదా ఎలా పడతాయి అని అనుకుంటే పొరపాటు ఇవన్నీ కూడా బ్యాంకుకు లింక్ అయి ఉంటాయి కాబట్టి అలాగే రెంటల్స్ లెక్కిస్తూ ఉంటారు ఒకవేళ వ్యాపారం చేయలేనప్పుడు పేటీఎం ద్వారా లావాదేవీలు అవసరం లేనప్పుడు వెంటనే పేటీఎం హెల్ప్లైన్ వారికి సమాచారం అందించి మీ యొక్క వ్యాపార లావాదేవీలు డి ఆక్టివేట్ చేసుకోగలరు లేనట్లయితే ఈ విషయం తెలిసిన అధికార అనధికార సేవా వ్యక్తులు మీ వద్దకు వచ్చి పేటీఎం వాడుతలేరు కాబట్టి వాపస్ ఇయ్యండి మేము దీన్ని డి ఆక్టివేట్ చేస్తాము అని చెప్పి తీసుకెళ్తే అది కంపెనీలో ఇవ్వకపోతే మీకు రెంటల్ పడుతూనే ఉంటుంది పైగా సౌండ్ బాక్స్ ఇవ్వకపోవడం చేత అది కూడా మీపై భారంగా మారనుంది. కాబట్టి పేటీఎం బిజినెస్ వాడకం దారులు జాగ్రత్తగా వ్యవహరించి అసలైన వారెవరు నకిలీ వారెవరో తెలుసుకుని సేవలు వినియోగించుకున్నట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఉంటాయి విషయం చిన్నదిగానే ఉన్నా మనం నిర్లక్ష్యం వహిస్తే జటిలంగా మారి ఆర్థిక న్యాయ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది తస్మాత్ జాగ్రత్త డి ఆక్టివేట్ అయ్యేంతవరకు రసీదు పొందే అంతవరకు ఈ విషయమై జాగ్రత్త వహించండి దీని పట్ల చాలామంది వ్యాపార వర్గాలు అనేక సమస్యలు ఎదుర్కొని ఏదైనా బ్యాంకు ద్వారా ఆర్థిక లావాదేవీలు ఉన్నప్పుడు మీకు మీ అకౌంటు సివిల్ చూపించడంలో దీని భారం కనిపిస్తూ పూర్తి డబ్బులు చెల్లించాల్సిందిగా సౌండ్ బాక్స్ కూడా ఇవ్వవలసిందిగా మరలా కోరుతారు కాబట్టి డి ఆక్టివేట్ అయ్యేంతవరకు దీని పట్ల శ్రద్ధగా ఉండండి సమస్యల నుంచి ఆర్థిక బ్యాంకు లావాదేవీల నుండి సురక్షితంగా ఉండండి.

# వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌కు సెల్యూట్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగర ప్రజలకు, ప్రయాణికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించే గ్రీన్ మ్యాట్ షెల్టర్ లు ఏర్పాటు.పోచంమైదాన్ బస్ షెల్టర్ కు తాత్కాలిక ఉపశమనం కల్పించిన ట్రాఫిక్ పోలీసులకు ధన్యవాదాలు.పోచంమైదాన్ లో బస్ షెల్టర్ పై కప్పు లేక గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.మహిళా ప్రయాణికులు పోచంమైదాన్ బస్ సెంటర్లో నిలబడే అవకాశం కల్పించిన వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సార్ కు సెల్యూట్ అంటున్న నగర ప్రజలు.ఎండ తీవ్రతకు వాహనదారులు, ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.వరంగల్ నగరంలో పలుచోట్ల ప్రయాణించే వాహనదారులు సిగ్నల్స్ వద్ద ఆగినప్పుడు బస్టాండ్లకు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా గ్రీన్ మ్యాట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కొమల్ల టోల్ ప్లాజా వద్ద లారీ బీభత్సం.





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కోమల్ల టోల్ గేట్ క్యాబిన్ లోకి దూసుకెళ్లిన లారీ టోల్ గేట్ క్యాబిన్ లో పని చేస్తున్న టోల్ సిబ్బందికి గాయాలు ఆసుపత్రికి తరలించిన స్థానికులు.పూర్తిగా ధ్వంసమైన టోల్ క్యాబిన్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

# వరంగల్ లో స్టెరాయిడ్స్,మట్వాడ స్టేషన్ లో కేసు నమోదు

## నలుగురి పై కేసు నమోదు,ఒకరు అరెస్టు ఏసిపి నందిరామ్ నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ లో స్టెరాయిడ్స్ విక్రయం మొదలైంది. నగరంలో నిషేదిత స్టెరాయిడ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని మట్టెవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది తొలుత స్టెరాయిడ్స్ కేసు కావడం గమనార్హం. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ వెల్లడించారు. వరంగల్ మంగళికుంట, డాక్టర్స్ కాలనీ -2 మార్కండేయ వీధికి చెందిన కందగట్ల శ్రావణ్ కుమార్ అలియాస్ కిరణ్ నిషేదిత స్టెరాయిడ్స్ విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఆయన ఇంట్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.20వేల విలువ కలిగిన నిషేదిత స్టెరాయిడ్స్ పట్టుబడినట్లు వెల్లడించారు. బాడీ బిల్డింగ్ పై ఆసక్తితో ఐదేళ్ల క్రితం హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని జేడీ జిమ్ లో శిక్షణ తీసుకుంటున్న సమయంలో కందగట్ల శ్రావణ్ కుమార్ కు ఆన్ లైన్ లో ప్రశాంత్ అనే వ్యక్తి పరిచయం అయ్యారు. త్వరగా శారీరక దృఢత్వాన్ని సాధించాలంటే స్టెరాయిడ్స్ వినియోగించాలని ఆయన సూచించడంతోపాటు శ్రావణ్ కుమార్ కు తెలిపారు. అప్పటి నుంచి శ్రావణ్ కుమార్ స్టెరాయిడ్స్ వినియోగించడంతో పాటు వైజాగ్ ప్రాంతానికి చెందిన మణికంఠ, ఆనంద్ అనే ఇద్దరు వ్యక్తుల నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తూ శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలనుకునే వారికి విక్రయిస్తూ అక్రమమార్గంలో డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రశాంత్, మణికంఠ, ఆనంద్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు. తక్కువ సమయంలో శారీరక దృఢత్వాన్ని పొందడం కోసం నిషేదిత ఉత్పత్తులను వాడటం వల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే గుండె సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఏసీపీ వెల్లడించారు. కాగా, శ్రావణ్ కుమార్ పై కాస్మెటిక్స్ అండ్ డ్రగ్స్ యాక్ట్ 1940 సెక్షన్ 18, భారతీయ శిక్షాస్మృతి 318(4), 123 ప్రకారం కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు కీలక ఆధారాలు సేకరించిన మట్టెవాడ పోలీసులను ఏసీపీ నందిరాం నాయక్ అభినందించారు.పరారి లో ఉన్న వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# ఏ గ్రూపులో 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి...

## .. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం అధ్యక్షులు సిరిపాటి వేణు



**శేరిలింగంపల్లి ప్రతినిధి..**

ఏ గ్రూప్లో 15కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బుడగ జంగాల అభివృద్ధికి కృషి చేయాలని బేడ బుడగ జంగం జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాద్ లో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి బేడ బుడగ జంగాల అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ. ..స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్లో చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బుడగ జంగాలకు 15 శాతం అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బేడ, బుడగ జంగం జన సంఘం కమ్యూనిటీహాల్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జనసంగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి బాషాశివ, జాయింట్ సెక్రటరీ కళ్లెం ముత్తు, హైదరాబాద్ అధ్యక్షులు పస్తం దేవుడు కుమార్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర జంగయ్య, పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఉద్యోగ భద్రత కోసం పార్ట్ టైం అధ్యాపకులు చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు వివిధ వర్గాలకి, సంఘాలకి విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను డిమాండ్ లను చలో సెక్రటేరియట్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపక నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకులకి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జీవో నెంబర్. 21 లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని పరిగణలోకి తీసుకొని జీవో మార్గదర్శకాలను కూడా మార్చాలని డిమాండ్ చేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధనకి ఇతర అధ్యాపక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల డిమాండ్ ల సాధన కోసం



సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుండి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజినాయక్ అధ్యాపకులు బిక్షపతి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట భవిత సెంటర్లో అవగాహన సదస్సు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట మండల విద్యాధికారి ఎం.జ్యోతి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాల పై తెలిపి, విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో మారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామన్నపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భవిత సెంటర్ కో ఆర్డినేటర్ జంగమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.






# అద్దంకి దయాకర్ పై పోలీసు స్టేషన్ లో పిర్యాదు...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను శనివారం రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ బి సి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మీద మియాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, పట్టాభిరామ్, కిరణ్ కుమార్ రెడ్డి, మన్య సురేష్ ప్రభాకర్ పారానంది నాగులు, జే శ్రీను ,పాపయ్య, మన్యం, జె. ప్రసాద్, జె శీను, అప్పారావు, పత్తి బాషా శివ, అభిషేక్, పాల్గొనడం జరిగింది.

## బల్దియా కమిషనర్ కు కార్పొరేటర్ వినతి



వరంగల్, అక్షిత బ్యూరో:

ఖిలా వరంగల్ లోని కాకతీయుల నాటి పురాతన స్వయంబు శంభూలింగేశ్వరా స్వామి ఆలయం అభివృద్ధి కీ సహకరించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడే ను 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 50 లక్షల నిధులతో ఆలయం చుట్టు ప్రహరీ గొడ నిర్మాణం జరుగుతుందని. ప్రహరీ గోడతో పాటు ఆలయ ప్రాంగణంలో పగిలి పోయిన బండలు తొలగించి ప్రాంగణం మొత్తం సీసీ ఫ్లాట్ ఫామ్ నిర్మాణం చేసి వర్షం నీరు పోయందుకు ఒక సంపూ నిర్మాణం అందులో మోటార్ ఏర్పాటు ఆలయ అభివృద్ధి కీ సహకరించాలని కోరినట్లు తెలిపారు. బల్దియా కమీషనర్ మాట్లాడుతూ సంబంధిత ఈఈ, డీఈ , ఏఈ లకు చెప్పి తప్పకుండ ఆలయ అభివృద్ధికీ సహకరిస్తామని, అభివృద్ధి పనులు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

## సంపాదకీయం...

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.




### తొక్కిపట్టిన గవర్నర్

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి. ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది.

### పరిశీలన తంతుకూ పగ్గాలు

రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది.

### కేరళ పోరాటం

ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది.

### కేంద్రం బాధ్యత

కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

# మినర్వా బ్యాంకేట్ హాల్ లో లివింగ్ ఈజీ, ట్రూ, కమ్యూనిటీ మిల్లెట్స్ ప్రారంభం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మాదాపూర్ మినర్వా బ్యాంకెట్ హాల్ లో లివింగ్ ఈజీ ట్రూకమ్యూనిటీ మిల్లెట్స్ ను ప్రారంభ కార్యక్రమం ను శ్రీమతి అమల అక్కినేని చేతుల మీదుగా శనివారం రోజు హైదరాబాద్లో ఘనంగా ప్రారంభించారు ప్రముఖ నటి, సామాజిక కార్యకర్త శ్రీమతి అమల అక్కినేని . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె, ఆహారం, ఆధ్యాత్మికత, ఆరోగ్యం, ఉద్యమోన్ముఖత ఈ నాలుగు అంశాలు మన జీవితంలో ఎంతో కీలకం అని తెలియజేశారు.ఈ లెట్ సి ప్రారంభ వేడుక సందర్భంగా ఆమె ఒక ముఖ్యమైన సందేశం ఇచ్చారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆర్థికంగా బెటర్ , ఆనందంగా జీవించాలి. అలాంటి జీవితం కోసం లెట్ సి ద్వారా ఫిజికల్ మీటింగ్స్, ఆన్లైన్ సమావేశాలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అందరికి ప్రస్తుతం సభ్యులైనా, రాబోయే సభ్యులైనా ఈ కమ్యూనిటీ నుంచి మంచి సహాయం లభిస్తుంది" అని తెలిపారు.ఆమె తాను గత కొంతకాలంగా సిరిధాన్యాలను (మిల్లెట్లు) ఉపయోగిస్తున్న విషయాన్ని పంచుకున్నారు. ప్రజలంతా మిల్లెట్లు తినడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యం మెరుగవుతుంది అని సూచించారు. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. మిల్లెట్స్. కం ద్వారా మిల్లెట్లపై అవగాహన పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు.మధ్యతరగతి యువతను మిల్లెట్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని కూడా ఆమె ప్రశంసించారు. ఈ ప్రయాణానికి మార్గదర్శకుడిగా ఉన్న లెట్ సి చేర్మన్ శ్రీ ప్రసన్న శ్రీనివాస్ శరకడం పనితీరును కొనియాడారు.ఇంకా, 50 మంది డాక్టర్లతో ఏర్పాటు చేసిన హెచ్. ఎన్. ఎ కౌన్సిల్ గురించి మాట్లాడుతూ, ఇది 2025 నాటికి 1000 మందికి పెరిగే లక్ష్యంతో ముందుకెళ్తుందని అభినందించారు.ఈ సందర్భంగా ప్రసన్న శ్రీనివాస్ శరకడం మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు – ఉదయాన భోజనాల పొడులు, నూడుల్స్, పాస్తా, స్నాక్స్, మితాయిలు మొదలైనవి– గురించి వివరించారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం ఒక మిల్లెట్ భోజనం తీసుకోవాలి అనే లక్ష్యాన్ని తెలియజేశారు.డాక్టర్ మోనికా, శ్రవంతి , హెచ్. ఎన్. ఎ కౌన్సిల్ తరపున మాట్లాడుతూ మండలాల వారీగా ఆరోగ్య అవగాహన పెంచేందుకు డాక్టర్లు కృషి చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీశ గోషికా, సీఏ ప్రవీణ్ కుమార్, మిల్లెట్ రైతులు, వినియోగదారులు మరియు లెట్ సి సభ్యులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు కొత్త జీవం

**-టిజీటిఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కోట రవికుమార్**

**-తెలంగాణ ప్రభుత్వం అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారథ్యంలో మందడుగేస్తాం**

**-భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటాం : వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

**-జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు : రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు**

**-విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎండీ నవాబ్ పాషా**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం నూతన ఆర్ ఓ ఆర్ చట్టం జీపీవో ల విధులు బాధ్యతలు అవగాహన అనే అంశంపై గరికె ఉపేంద్ర రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం భద్రాది జిల్లాతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీటీ ఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్ రెవెన్యూ చట్టంపై అనుభవం ఉన్న ప్రముఖులు కే వెంకటేశ్వరరావు ఆదిరాజు సీతారామరాజు సీనియర్ జర్నలిస్ట్ వనం నాగయ్య గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి మనందరం కృషి చేయాలని అన్నారు.



తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి వారి రాష్ట్ర బృందం గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సారథ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు, ప్రభుత్వం అండతో భూ భారతి చట్టం విజయవంతం చేద్దామని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారథ్యంలో మందడుగేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటామని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. గత పాలనలో ఆత్మ గౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టించిన ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్వోలు అంతా ఆనందంగా ఉన్నారని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం నిబంధనల మేరకు పని చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల చైర్మన్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగలు అంతా ఐక్యంగా కలిసి ప్రభుత్వ లక్ష్యం కోసం పనిచేస్తామని గరికె ఉపేంద్రరావు తెలిపారు. జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు అన్నారు. 1954, 55 కాస్రా పహణీలు 1981లో మార్పులు చేశారని వెంకటేశ్వరరావు తెలియజేశారు.విధులను వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ విశ్రాంత ఎంపీడీఓ ఎండీ నవాబ్ పాషా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుటుంబాన్ని కాపాడుకోవడంలో పూర్వ విఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని నవాబ్ పాషా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూర్వ వీఆర్వోలు ఆత్మగౌరవంతో ముందడుగు వేయాలని ఫ్రిలాన్స్ జర్నలిస్ట్ వనం నగయ్య సూచించారు. అవినీతి మరకలు అంటకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గం నిర్దేశాలను పాటించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని వనం నాగయ్య సూచించారు. చట్టాలను పూర్తిగా అవపోసన పట్టాలని మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు సెమినార్లో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు ఏమాత్రం అనుమానాలకు తావు లేకుండా వ్యవస్థలోకి వచ్చేందుకు ఆప్షన్లు ఇవ్వాలని కోరారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి చట్టం విజయవంతంగా ముందుకెళ్లేలా ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా పని చేయాలని వారు సూచించారు. జిపిఓలుగా గ్రామస్థాయిలో భూ భారతి చట్టం లో ప్రాథమిక క్రియాశీలక అధికారులుగా జిపిఓలు ప్రత్యేకంగా కార్యాచరణతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడంతో జిపిఓలుగా గ్రామస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతామని వారు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ మహిళా అధ్యక్షురాలు తాటి ఇందిరమ్మ, కొమరం కృష్ణవేణి వసంత భాయి శ్రీవాణి పద్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కాక శ్రీను యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే జానిమియా రాష్ట్ర ప్రచార కార్యదర్శి ధరావత్ భాస్కర్ రాష్ట్ర నాయకులు వజ్జా రామారావు కిషోర్ బంక కృష్ణయ్య వాంకుడోత్ వెంకన్న మక్కాల శ్రీనివాస్ వివిధ ప్రాంతాలకు చెందిన వీఆర్వో లు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగిన ఇషాంత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025లో 35వ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న పేసర్ ఇషాంత్ శర్మ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇషాంత్ తన 3 ఓవర్ల స్పెల్ లో 19 పరుగులిచ్చి డోనోవన్ ఫెరీరా వికెట్ తీసుకున్నాడు. అయితే ఈ మ్యాచ్ సమయంలో ఇషాంత్ శర్మ ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగాడు.నిజానికి ఇదంతా ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ లో 19వ ఓవర్ సమయంలో జరిగింది. ఈ ఓవర్‌ను గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ బౌలింగ్ చేశాడు. అశుతోష్ శర్మ తన ఓవర్ చివరి బంతికి స్ట్రైక్‌లో ఉన్నాడు. ఇషాంత్ అశుతోష్ కు షార్ట్ బాల్ వేశాడు. ఈ బంతి అశుతోష్ భుజానికి తగిలి వికెట్ కీపర్ వద్దకు వెళ్లింది. అయితే ఇషాంత్, గుజరాత్ జట్టు క్యాచ్ ఔట్ కోసం అప్పీల్ చేశారు. కానీ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. బంతి తగిలిన తర్వాత అశుతోష్ పరుగు తీశాడు. అంపైర్ లెగ్ బైగా ఒక పరుగు ఇచ్చాడు.అశుతోష్ శర్మ బౌలింగ్ ఎండ్ కు చేరుకున్నప్పుడు అతనికి, ఇషాంత్ శర్మకు మధ్య చిన్న వాదన జరిగింది. ఇద్దరూ ఒకరితో ఒకరు ఏదో మాట్లాడుకుంటూ కనిపించారు. అయితే వారిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో తెలియదు. కానీ ఇషాంత్‌కు అశుతోష్‌పై ఏదో కోపం వచ్చినట్లు అనిపించింది. 19వ ఓవర్లో ఇషాంత్ శర్మ కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఆ ఓవర్ వేసిన తర్వాత ఇషాంత్ శర్మ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు.మ్యాచ్ గురించి చెప్పాలంటే, టాస్ ఓడిన తర్వాత మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. గుజరాత్ కు ఢిల్లీ 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది...





# ధోనీపై వెటకారంగా స్పందించిన అశ్విన్

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐపీఎల్ ప్రారంభం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ధోనీ గురించి తెగ చర్చ నడుస్తోంది. ముఖ్యంగా సీఎస్కే మ్యాచ్ ఉంటే చాలు, ఇక కామెంటరీ ప్యానెల్?లో చర్చంతా మహీ గురించే ఉంటుంది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. తాజాగా చెన్నై సీనియర్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ధోనీ విషయంపై కాస్త వెటకారంగా స్పందించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్?లో ప్రస్తుత ఐపీఎల్? గురించి మాట్లాడాడు. ఈ ప్యానెల్??లో అశ్విన్?తోపాటు మరో ఇద్దరు క్రికెట్ ఎక్స్?పర్ట్?లు కూడా ఉన్నారు. ఈ చర్చలో ఒక సమయంలో ధోనీ ప్రస్తావన వచ్చింది. 'అశ్విన్ నువ్వు తమిళనాడు ప్రీమియర్ లీగ్?లో నీ జట్టును అద్భుతంగా నడిపించావు. నువ్వు కెప్టెన్సీ వహించిన జట్టు %ఒచీూా% టైటిల్ నెగ్గింది. అందుకే జట్టుకు కెప్టెన్సీ చాలా ముఖ్యమని నేను నమ్ముతాను. అందుకే కెప్టెన్? అంటే సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, తలా ధోనీలా ఉండాలి' అని ప్యానెల్?లోని ఓ వ్యక్తి అనగానే, అశ్విన్ వెంటనే కలుగజేసుకున్నాడు.'ష్, ష్' అంటూ ధోనీ గురించి, చెన్నై గురించి మాట్లాడొద్దని సైగలు చేశాడు. దానికి ప్యానలిస్ట్? కూడా స్పందించాడు. 'నువ్వు అలా అనకూడదు. ఇక్కడ నేను ఓ ప్రేక్షకుడిగా మాట్లాడతాను' అని అన్నాడు. ప్రస్తుతం ఇది కాంట్రవర్సీ అయ్యింది. అశ్విన్? ఇలా ప్రవర్తించడం ఏ మాత్రం కరెక్ట్ కాదంటూ ధోనీ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే ఇటీవల అశ్విన్ ఛానెల్?లో చెన్నై జట్టు గురించి ఓ చర్చ జరిగింది. దీనిపై క్రికెట్ ఎక్స్?పర్ట్? ఒకరు చెన్నై కోచ్ ఫ్లెమింగ్?ను ప్రశ్నించగా, తనకు 'అశ్విన్ యూట్యూబ్ ఛానెల్' గురించి తెలియదు అని రిప్లై ఇచ్చాడు. అసలు అశ్విన్?కు ఓ ఛానెల్ ఉందన్న విషయం తనకు తెలియదని, తాను అలాంటివి ఫాలో అవ్వనని అన్నాడు. దీంతో ఇకపై చెన్నై మ్యాచ్?ల గురించి తన ఛానెల్?లో చర్చించకూడదని అని అశ్విన్ నిర్ణయించుకున్నట్లు తేల్చి చెప్పాశాడు. ఈ కారణంగానే తాజా చర్చలో ధోనీ, చెన్నై ప్రస్తావన రాగానే అశ్విన్ 'వద్దు' అన్నట్లు సైగలు చేశాడు.


# ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి..

## భారత్‌లో భారీగా పెరుగుతున్న పసిడి దిగుమతులు..!

**అక్షిత ప్రతినిధి :**

పసిడి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. సుంకాల ఆందోళనల మధ్య బంగారం పెరుగుతుండడం అందరూ ఆందోళనకు గురవుతున్నారు. మరో వైపు భారత్‌లో బంగారం దిగుమతులు భారీగానే పెరుగుతున్నాయి. మార్చిలో బంగారం దిగుమతుల్లో భారీగా వృద్ధి నమోదైంది. ఈ ఏడాది మార్చిలో 192.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. భారతీయ కరెన్సీలో దాదాపు 38వేల కోట్లకు చేరాయి. అంతకు ముందు నెలతో పోలిస్తే గణనీయంగా దిగుమతులు పెరిగినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు తెలిపాయి. దిగుమతులు పెరగడం దేశ వాణిజ్య లోటుపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది.కరెంట్ అకౌంట్ లోటును ప్రభావితం చేసే బంగారం దిగుమతులు ఫిబ్రవరి 2025లో దాదాపు 62 శాతం తగ్గాయి. జనవరిలో 40.8 శాతం, డిసెంబర్ 2024లో 55.39 శాతం పెరిగాయి. అయితే, వెండి దిగుమతులు మార్చిలో 85.4 శాతం తగ్గి 119.3 మిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం బంగారం దిగుమతులు 27.27 శాతం పెరిగి 58 బిలియన్లకు చేరాయి.

ఇది 2023-24లో 45.54 బిలియన్లుగా ఉన్నది. దేశం మొత్తం దిగుమతుల్లో బంగారం వాటా 8 శాతం. గత ఆర్థిక సంవత్సరంలో వెండి దిగుమతులు 11.24 శాతం తగ్గి 4.82 బిలియన్లకు చేరాయి. ధరలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ పసిడి దిగుమతులు పెరగడం, బంగారం సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పెట్టుబడిదారులు భావిస్తున్నారు. ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చిత, దేశాల మధ్య ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల సైతం దిగుమతులు పెరిగేందుకు కారణం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.భారత్ బంగారం దాదాపు 40శాతం స్విట్జర్లాండ్ నుంచే దిగుమతి చేసుకుంటున్నది. ఆ తర్వాత 16శాతంతో దుబాయి రెండో స్థానంలో నిలిచింది. పదిశాతంతో దక్షిణాఫ్రికా మూడోస్థానంలో ఉంది. ఈ ఏడాది జనవరి ఒకటిన పది గ్రాముల పసిడి రూ.79,390 వద్ద ఉండగా.. ఏప్రిల్ 17 నాటికి పది గ్రాములకు రికార్డు స్థాయిలో రూ.98,170కి చేరింది. బంగారం దిగుమతులు పెరగడం వల్ల మార్చిలో దేశ వాణిజ్య లోటు 21.54 బిలియన్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 282.82 మిలియన్లకు చేరుకుంది. ఏప్రిల్ 11తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక ద్రవ్యం (ఫారెక్స్) నిలువలు 1.57 బిలయన్లు పెరిగి 677.83 బిలియన్లకు చేరుకున్నాయి. ఫారెక్స్ నిలువలు పెరుగడం వరుసగా ఆరోసారి. ఆర్‌బీఐ డేటా ప్రకారం.. ఫారెక్స్ నిలువలు 892 మిలియన్ డాలర్లు పెరిగి.. 574.9 బిలియన్లకు చేరాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..



# ఆ రియాక్షన్‌కి షాకయ్యా

**అక్షిత ప్రతినిధి :**

'ప్రేక్షకుల స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. విజయశాంతిగారితో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా. తల్లీకొడుకుల బాండింగ్ ఆడియన్స్‌ని బాగా ఆకట్టుకుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి క్రాఫ్ట్‌ని ప్రేక్షకులు పొగుడుతున్నారు. ముఖ్యంగా ట్కక్లైమాక్స్ ఈ సినిమాకు హైలైట్. మా అబ్బాయి సినిమా చూసి ఇలాంటి సీక్వెన్స్ ఇండియన్ స్క్రీన్‌పై చూడలేదన్నాడు. ఆ రియాక్షన్‌కి నేను షాక్ అయ్యాను. ఏదేమైనా ఈ క్రెడిట్ అంతా దర్శకుడు ప్రదీప్‌దే' అని హీరో కల్యాణ్‌రామ్ పేర్కొన్నారు. ఆయన హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ ప్రెస్‌మీట్‌లో కల్యాణ్‌రామ్ మాట్లాడారు. 'నిర్మాణంలో ఉన్నప్పుడే ఈ సినిమా సూపర్‌హిట్ అవుతుందని నమ్మాం. ఆ నమ్మకం నిజమైంది' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. ప్రేక్షకులకూ, ఈ సినిమాకు పనిచేసిన వారందరికీ దర్శక, నిర్మాతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దమ్మ తల్లి గుడికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయం





**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఆలయ నిర్మాణ కమిటీ వారి వినతి మేరకు శనివారం గుడిని సందర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,116 రూపాయలు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి కమిటీ వారికి అందించారు. అనంతరంమండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల వివిధ కారణాల వల్ల మరణించిన పిట్టల వెంకటయ్య బూడిద రాజు గంగారపు వెంకన్న శ్రీనివాసరెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం ఆయిల్ క్యాన్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్,స్థానిక ముదిరాజ్ కమిటీ నాయకులు పిట్టల వెంకటయ్య, కత్తి సోమన్న శ్రీనివాస్, కత్తి సత్తయ పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలి

### ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏఐ డి డబ్ల్యుఏ) ఐద్వా "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. అంబేద్కర్, పూలే జయంతు లను పురస్కరించుకొని ఐద్వా రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా హక్కుల పరిరక్షణ బస్సు యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో భాగంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద. ప్రజాసంఘాల నాయకులు ఆ బస్సు యాత్ర కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగంలో స్త్రీ ,పురుషులకు సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళలపై అసమానత్వం కొనసాగుతుందని, విద్య వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆమె అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు రాజ్యాంగ హక్కుల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "భేటీ భచావో" "భేటీ పడావో" అని అంటూనే మహిళలపై జరుగుతున్న దాడులు హింస, లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు, కుల దురహంకార హత్యలు తదితర వాటి గురించి ఏమాత్రం మాట్లాడడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రైతాంగ సాయుధ పోరాట వారసత్వం ఉన్న తెలంగాణ గడ్డపై నేడు కుల దృహంకార హత్యలు జరగడం దారుణమని అన్నారు. రానున్న రోజుల్లో పూలే,అంబేద్కర్ స్ఫూర్తితో స్త్రీ హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే అశాలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయి లీల, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటి సభ్యురాలు బద్దిపడగ పరమేశ్వరి, ఇప్పకాయల శోభ, బండకింది సరిత, మనస్విని, శోభ, కవిత, చంద్ర కళా, జ్యోతి, చంద్రకళ, కనక లక్ష్మీ, కనకావ్వ, లావణ్య, లక్ష్మి, మరియు ప్రజా సంఘాల నాయకులు నక్కల యాదవ రెడ్డి, శెట్టిపల్లీ సత్తిరెడ్డి, కొంగరి వెంకట్ మావో, బండకింది అరుణ్ కుమార్, తాడురి రవీందర్ , రాళ్లబండి నాగరాజ, అశోక్, మల్లేశం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


# అంగన్ బడి లో పోషణ పక్షం కార్యక్రమం


**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి పట్టణ మున్సిపాలిటీ గడిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన గారు మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. రక్తహీనత రాకుండా ఆకుకూరలు పప్పు దినుసుల గురించి వివరించారు. అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అన్నప్రాసన ,సీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య గారు ,సూపర్వైజర్స్ కందుకూరి మంగమ్మ, ఎండి కైరున్నిసా, కే ప్రమీల, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడీ హెల్పర్స్, ఆశాలు గర్భవతులు ,బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పాడైపోయిన పాములపాడు - భీమారం రహదారి

## పట్టించుకోని పాలకులు పరేషాన్ అవుతున్న ప్రయాణికులు





**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ఉమ్మడి వేములపల్లి మండల ప్రజలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రధానంగా వినియోగించే రహ దారి మాడ్గులపల్లి మండలం పాములపాడును ఒడికేతేపల్లివ ఎండలంభీమారంవెళ్లే రహదారి.ఈ రహదారికి తారు రోడ్డు వేసి 15ఏళ్ళుగడిచిపోగా నిత్యంవాహనదారులతోరద్దీగా ఉ ఒడటం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైగుంతలవ ాయం అయింది. మాడ్గుల పల్లిమండలకేంద్రంతో పాటుఅటు ఇందుగుల, గుర్రప్పగూడెం, ఆగామోత్కూర్, చిరుమర్తి, పోరెడ్డిగూడెం గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలతో పాటుఇటు కుక్కడం,గండ్రవాని గూడెం,తోపుచర్ల, ఇస్కబా యిగూడెం ,సీత్యాతండ, బొమ్మకల్లు, భీమనపల్లి, కల్వలపాలెం, పాములపాడు గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలు నిత్యం వందలాది వాహనాలతో ఈ రోడ్డుపై ప్రయాణం కొనసాగిస్తున్నారు .సూర్యాపేట వెళ్లేందుకు దగ్గరిదారికావడంతో ప్రయాణికులు ఈ రహదారిపై వెళ్లే ందుకు ఇష్టపడుతుంటారు. తారురోడ్డువేసి15ఏళు ్లగడిచినప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయి వేసిన డాంబర్ తో పాటు కంకరరోడ్డుధ్వంసమై గుంతల మయంగా మారింది. రహదారి మరమ్మతుల ఎచేపట్టకపోవడంతో గుంతలదారిపై ప్రయాణం చేసినఅనేకమందిప్ర యాణికుల ఎవాహ నదారుల ఎప్రమాదాలకుగురైకాళు ్లచేతులువిరగ్గొట్టుకొని వికలాంగులుగా మారిన సంఘటనలు అనేకంచవిచూశాయి. ఇంత జరుగుతున్న ప్పటికీ ప్రభుత్వంఅధికారు లుస్పందించకపో వడ ంతోప్రయా ణికులుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని



సామాజిక కార్యకర్త ఏర్పుల వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధి కారులు స్పందించి వేలాది మంది నిత్యం ప్రయాణం చేసే పాములపాడు - భీమారం రహదారికి మరామత్తులు చేసిప్ర యాణికు లఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### వేములపల్లి మండల వైద్యాధికారి డా. సుచరిత



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

సమతుల ఆహారంతో గర్భిణులు బాలింతలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యవంతులావుతారని వేములపల్లి మండల వైద్యాధికారి డా.సుచరిత అన్నారు. ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ సెక్టరు పరిధిలోని సీత్యాతండ అంగన్వాడి సెంటర్ లో శనివారం నిర్వహించిన పోషణ పక్వడ కార్యక్రమం ఆమె పాల్గొని గర్భిణీలు బాలింతలు, కిషోర బాలికలు తీసుకోవాల్సిన ఆహార నియమాలు పాటించాల్సినఆరోగ్యసూత్రాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం లోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమం ఐసిడిఎస్ ఆగమోత్కూర్ సెక్టర్ సూపర్వైజర్ నాగమణి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి కావ్య,ఎఎన్ ఎం ఝూన్సీ, ఆశ వర్కర్ మంగమ్మ,అంగన్వాడీ టీచర్లు వంకుడోతు గీత , వడ్డే సరిత-సత్యమ్మ,విఓఏ, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ ల దిష్టి బొమ్మలు దహనం

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలపై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ ల దిష్టిబొమ్మలను శనివారం వేములపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో దహనంచేశారు.ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిగాఉన్ననాయకులనుకాపాడుకోవడం కోసం కాంగ్రెస్,నాయకులు ఈడి కార్యాలయం ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఎటువంటి అవినీతికీ తావు లేకుండా గత 11ఏళ్లుగా దేశప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయినా ఆరు గ్యారెంటీలు అమలు చేయచేతకాక డైవర్షన్ రాజకీయాలకు నోటుకు ఓటు దొంగ రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు తెరలేపిందన్నారు. దేశ



ప్రధానిపై అనుచిత వాక్యాలు చేయడం ప్రధానమంత్రి పదవిని అవమానించడమేనని, విద్వేషాలు రెచ్చగొట్టడం, చట్టాలను ధిక్కర చర్యలకు పాల్పడిన అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ లపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చానాయకులుమల్లికాంటి రమేష్ నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డిమజ్జిగపురాంరెడ్డి,పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం






**మిర్యాలగూడ ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :**

ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ -2025 శనివారం ఎంఎల్సి శంకర్ నాయక్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుండి రాజీవ్ చౌక్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఏసక్రీస్తు చూపిన త్యాగాల బాటలో అందరూ పయనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కాంతయ్య, సిహెచ్ విద్యాసాగర్, కెఎస్ విక్టర్, పి ఆర్ ఎలీషా,కోడిరెక్క మట్టయ్య, తాళ్లపల్లి రవి, పెయ్యల ప్రసాద్, రత్నం, నాయకులు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎస్ మార్ట్ ను ప్రారంభించిన ఖమ్మం మేయర్ నీరజ తుమ్మల యుగంధర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఖమ్మం నగరం పాకబండ బజార్ బోనకల్ రోడ్డు నందు ఎస్ మార్ట్ ని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుమ్మల యుగేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకులు ఇస్మాయిల్ ను అభినందించారు. ఈ సందర్భంగా మార్ట్ ని ప్రారంభించిన మేయర్ నీరజను తుమ్మల యుగంధర్ ను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశ్రిఫ్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

సినిమా
CINEMA



# ఈ సారి పాన్ ఇండియా లెవల్‌లో మోహన్‌లాల్ దృష్యం-3..!

మలయాళంలో 'దృశ్యం' ఫ్రాంచైజీ ఓ సంచలనం. ఇప్పటివరకూ ఈ ఫ్రాంచైజీలో రెండు సినిమాలొచ్చాయి. ఈ ఫ్రాంచైజీ ఇతర భాషల్లోనూ రీమేక్ అయ్యి.. ప్రతి భాషలోనూ భారీ విజయాలను అందుకుంది. ఆ విధంగా దేశవ్యాప్తంగా 'దృశ్యం ఫ్రాంచైజీ' ఓ సెన్సేషన్. ఏదేమైనా ఈ క్రెడిట్ పూర్తిగా మాతృకల దర్శకుడైన జీతూ జోసఫ్‌కే దక్కుతుంది. ప్రస్తుతం జీతూ 'దృశ్యం 3' తెరకెక్కించే పనిలో ఉన్నారు.ఈ సినిమా కూడా ఇతర భాషల్లో రీమేక్ అవ్వడం ఖాయం అని అందరూ అనుకుంటున్న తరుణంలో.. 'దృశ్యం 3'ని రీమేక్ చేయాలని చూస్తున్న ఇతర భాషలకు చెందిన మేకర్లందరి ఉత్సాహానికీ హీరో మోహన్‌లాల్ అడ్డుకట్ట వేశారు. మలయాళంలో రూపొందుతున్న 'దృశ్యం 3' ఈ దఫా పానిండియా స్థాయిలో విడుదల కానుంది. అన్ని భాషల్లోనూ ఇక హీరో మోహన్‌లాలే. దర్శకుడు జీతూ జోసఫ్పే. మలయాళంలో వందకోట్లు, హిందీలో రెండొందల కోట్లు, ఇతర భాషలన్నీ కలిసి ఓ రెండొందల కోట్లు.. ఇలా రమారమీ ఓ అయిదొందల కోట్లకు టార్గెట్ పెట్టారు హీరో మోహన్‌లాల్.



# కమల్ రాసిన పెళ్లిపాట

37ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కమల్‌హాసన్, మణిరత్నం కలిసి పనిచేస్తున్న చిత్రం 'థగ్ లైఫ్'. శింబు, త్రిష కృష్ణన్, ఐశ్వర్యలక్ష్మి, అభిరామి కీలక పాత్రధారులు. ఈ భారీ పానిండియా చిత్రం జూన్ 5న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. చెన్నైలో ఓ భారీ ఈవెంట్‌ని నిర్వహించి ఈ సినిమాలోని తొలి పాటను విడుదల చేశారు. ఈ వేడుకలో కమల్‌హాసన్, మణిరత్నం, ఏ.ఆర్.రె హమాన్, త్రిష సందడి చేశారు. పెళ్లి వేడుక నేపథ్యంలో 'జింగుచా..' అంటూ మొదలయ్యే ఈ పాటను కమల్‌హాసన్ స్వయంగా రాయడం విశేషం. ఏ.ఆర్.రెహమాన్ స్వరపరిచిన ఈ గీతాన్ని వైశాలీ సమంత్, శక్తిశ్రీ గోపాలన్, ఆదిత్య ఆర్.కె కలిసి ఆలపించారు. కమల్‌హాసన్‌తో పాటు శింబు, త్రిష, సానియా మల్హోత్రా, నాజర్, తనికెళ్ల భరణి ఈ పాటలో ఆడిపాడారు. పెళ్లి వేడుకలో భాగంగా ఈ పాటను చిత్రీకరించినట్టు పాటను చూస్తే అర్థమవుతున్నది. శ్రేష్ట్ మూవీస్ ద్వారా తెలుగులో ఈ సినిమా విడుదల కానుంది. వచ్చే నెల 23న ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ సినిమాకు సంబంధించిన మ్యూజిక్ ఈవెంట్‌ని నిర్వహించనున్నామనీ, ఈ ఈవెంట్‌లో ఏ.ఆర్.రెహమాన్ ప్రదర్శన ఇవ్వనున్నారని మేకర్స్ తెలిపారు.



# దూరదర్శని కలిపింది ఇద్దరిని

సువిక్షిత్, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. 'కలిపింది ఇద్దరిని' ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు బి.సాయిప్రతాప్‌రెడ్డి, జయశంకర్ రెడ్డి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సినిమా నుంచి 'అపన్నా తనామనా' అనే లిరికల్ వీడియోను ప్రముఖ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హీరో సువిక్షిత్ గొప్ప పాషన్‌తో నటించారని మెచ్చుకున్నారు.





# పాపం.. పూర్తిగా భ్రమలో ఉంది!

ఓ ఇంటర్వ్యూలో చిత్రంగా మాట్లాడి నెటిజన్లకు టార్గెట్‌గా మారింది బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. తన తాజా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఉత్తరాఖండ్‌లో నా పేరిట ఓ ఆలయం ఉంది తెలుసా? ఎవరైనా బద్రీనాథ్ వెళితే.. పక్కనే ఉన్న నా ఆలయాన్ని కూడా సందర్శించండి' అని చెప్పింది. ఇంకా మాట్లాడుతూ 'దిల్లీ విశ్వవిద్యాలయంలోనూ నా ఫొటోకు పూలమాల వేసి నన్ను 'దండమమాయి' అని పిలుస్తుంటారు తెలుసా? ఈ విషయంపై పలు వార్తా పత్రికల్లో కథనాలు కూడా వెలువడ్డాయి.కావాలంటే నెట్‌లో చూడండి' అంటూ చెప్పుకొచ్చింది ఊర్వశీ. అంతటితో ఆగకుండా.. 'దక్షిణాదిలో చిరంజీవి, బాలకృష్ణ, పవన్‌కల్యాణ్ వంటి టాప్‌స్టార్స్‌తో నటించా. అక్కడ కూడా నాకెంతోమంది అభిమానులున్నారు. దక్షిణాదిలోనూ నాకు రెండో ఆలయాన్ని నిర్మించాలని ఆశిస్తున్నా' అని చెప్పింది ఊర్వశి.ఈ పైత్యమంతా వింటున్న సదరు యాంకర్.. 'మీ గుడికి వచ్చిన వారికి మీ ఆశీర్వాదం ఉంటుందా? అని అడగ్గా.. 'అన్ని ఆలయాల్లో ఏం జరుగుతాయో.. అక్కడా అవే జరుగుతాయ్..' అని సమాధానమిచ్చింది ఊర్వశీ రౌతేలా. ఈ ఇంటర్వ్యూ చూసిన నెటిజన్లంతా 'పాపం.. ఈమె పూర్తిగా భ్రమలో ఉండిపోయింది..' అంటూ కామెంట్లతో ఆట పట్టిస్తున్నారు.



# నిజమైన హంతకుడు ఎవరు?

నవీన్‌చంద్ర హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్లైండ్ స్పాట్'. రాకేష్‌వర్మ దర్శకుడు. మ్యాంగో మీడియా పతాకంపై రామకృష్ణ వీరపనేని నిర్మించారు. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ హత్య విషయంలో పోలీస్ పరిశోధన నేపథ్యంలో ట్రైలర్ ఉత్కంఠగా సాగింది. నిజమైన హంతకుడు ఎవరు? అనే ఉత్సుకతను పెంచింది. నవీన్‌చంద్ర మాట్లాడుతూ 'సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది. ఇలాంటి పాత్ర చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది' అన్నారు. రొటీన్ మర్డర్ మిస్టరీ కథలకు భిన్నంగా ఈ సినిమాను తెరకెక్కించామని, ప్రేక్షకులకు ఆద్యంతం ఉత్కంఠకు గురిచేస్తుందని దర్శకుడు రాకేష్ తెలిపారు. రాశీసింగ్, అలీరెజా, రవివర్మ, గాయత్రి భార్గవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రీరామ్ మద్దూరి, రచన-దర్శకత్వం: రాకేష్‌వర్మ.

# మే ఒకటి నుండి అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో గుండె, కిడ్నీ వైద్యానికి ఆరోగ్యశ్రీ వర్తింపు

## ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన ఏకైక ఆసుపత్రి

### ఎండి డాక్టర్ శ్రీనివాసరెడ్డి





మిర్యాలగూడ, ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆస్పత్రిలో మే ఒకటి నుండి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేసే తాము అనేక క్లిష్టతర శస్త్ర చికిత్సలకు సౌకర్యవంతంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అందులో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రక్రియలన్ని పూర్తయ్యాయని మే ఒకటి నుండి ఆరోగ్యశ్రీపై సేవలు మొదలు పెడతామన్నారు. గత రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో వుంటూ ఎన్నో క్లిష్టతర శస్త్ర చికిత్సలు చేసి విజయవంతమయ్యామన్నారు. ఆసుపత్రిలో అధునాతన సూపర్ స్పెషాలిటీ సేవలు, సౌకర్యాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించిందన్నారు. మిర్యాలగూడలో ఐఎస్ఓ సర్టిఫికెట్ కలిగిన మొదటి ఆసుపత్రి తమదేనన్నారు. మే నుండి హృద్రోగ చికిత్సల కోసం అధునాతన సౌకర్యాలతో కూడిన మిషన్లను, నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులను తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారికి అత్యవసర చికిత్సలు అందజేయడంలో తమకు అపార అనుభవం ఉందన్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రి సిద్ధంగా ఉందనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్థోపెడిక్ డాక్టర్ నవీన్, డాక్టర్ అనిల్, డాక్టర్ గుర్నాథరెడ్డి, డాక్టర్ శ్రీరామ్ రాజా, డాక్టర్ ప్రశాంత్, హెచ్ఆర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# మాధవరం అరుణ దేవి మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

డిండి / అక్షిత ప్రతినిధి :



డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు తల్లి మాధవరం అరుణ దేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం అరుణదేవి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణ దేవి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, విద్యార్థి నాయకులు మన అశోక్ యాదవ్, మండల కార్యదర్శి గొడుగు వెంకటయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.

# శ్రీహాన్ హాస్పిటల్ వైద్యుల ఘన విజయం

## ఒకే కాన్పులో ముగ్గురి జననం

### డాక్టర్ విజిత గిరిధర్ రెడ్డి



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట మండల పరిదిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన షేక్ షబానా 22 సంవత్సరాలు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, నాటి నుంచి సంతానం కోసం అనేక హాస్పిటల్స్ తిరిగి అనేక ఇబ్బందులు పడ్డారు.. చివరగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీహన్ హాస్పిటల్ లో సంతాన చికిత్స పొంది చివరకు గర్భం దాల్చారు. ఆమెకు బిపి, షుగర్ థైరాయిడ్ తో భాధపడుతూ ఉండటం వలన శ్రీహన్ హాస్పిటల్ డాక్టర్. విజితగిరిధర్ రెడ్డి హైరిస్కు ప్రెగ్నెన్సీ గా అడ్మిట్ చేసుకొని సిజరిన్ చేయగా ఒకే కాన్పులో ముగ్గురు జన్మించడం జరిగింది (ఇద్దరు మగ శిశువులు ఒక ఆడ శిశువు. 1.8 1.5 1.5) కేజీల బరువు ఉన్నట్లు చెప్పారు. గతంలో కూడా ఎన్నో హైరిస్కు కేసులు చేసి అందరి మన్ననలు పొందారు. ఈరోజు తల్లి బిడ్డలను సురక్షితంగా డిస్చార్జ్ చేయడం జరిగింది ఈలాంటి కాన్పులు చాలా అరుదుగా జరుగుతుంది అని డాక్టర్. విజిత గిరిధర్ రెడ్డి చెప్పారు తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్టు శ్రీహాన్ హాస్పిటల్ డైరెక్టర్. డాక్టర్ గిరిధర్ రెడ్డి తెలిపారు వారి బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ డాక్టర్ విజితగిరిధర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల విద్యా అభివృద్ధి కోసం జెనోటెక్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్. చేయూత..

## 7.5 లక్షల విలువైన సి ఎస్ ఆర్ విరాళం జెనోటెక్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్.అందజేత..

అక్షిత న్యూస్ / గాజులరామారం :



సామాజిక బాధ్యతలో భాగంగా విద్యా రంగానికి ఎంతో దోహదపడే చర్యగా, శమీర్‌పేట్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన జెనోటెక్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్, కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమం కింద తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్. జె సి. జగద్గిరిగుట్ట, ఘట్‌కేసర్‌కు రూ. 7.5 లక్షల విలువైన పరికరాలను విరాళంగా అందజేసింది. ఈ విరాళాల్లో భాగంగా, విద్యార్థుల వసతి, ఆరోగ్యం, విద్యా అభ్యాసం పట్ల అనుకూలంగా ఉండేలా బెడ్లు, మెట్రస్లు, సీలింగ్ ఫ్యాన్లు, సోలార్ స్ట్రీట్ లైట్లు, టేబుళ్లు మరియు ఐరన్ ర్యాకులు వంటి ఆధునిక సౌకర్యాలు పాఠశాలకు అందించబడ్డాయి. ఈ చర్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నిత్య జీవితాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుంది. విరాళాలను జూపల్లి రేణుక, ప్రిన్సిపాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జెనోటెక్ ల్యాబొరేటరీస్ చూపిన మానవతా దృక్పథం అభినందనీయం. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేందుకు ఈ సదుద్దేశంతో చేసిన సహకారం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జెనోటెక్ ల్యాబొరేటరీస్ తరఫున శ్రీనివాస్ రెడ్డి హెడ్ హెచ్ఆర్ అబ్దుల్ గఫూర్ మొహమ్మద్ కంపెనీ సెక్రటరీ ప్రమోద్ జోషి మరియు నరసింహ రెడ్డి హాజరయ్యారు. వారంతా పాఠశాల ఆవరణను సందర్శించి విద్యార్థులతో పలకరించారు...

# గర్భిణీలు పోషకఅహారం తీసుకోవాలి

కోదాడ అక్షిత ప్రతినిధి




పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చిలుకూరు మండలంలో కోదాడ, హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల అధికారులు సంయుక్తంగా నిర్వహించినటువంటి పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సరైన పోషణ, పోషణ పై అవగాహన పరిసరాల పరిశుభ్రతలు అనేవి ఎంతో ప్రాముఖ్యమైన అంశాలుగా ఉంటాయని, కుటుంబ వ్యవస్థలో ఇంటి యజమానిగా ఉన్నవారు ఇంట్లోని ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింత పిల్లల పట్ల వారి పోషణ, ఆరోగ్య పరిస్థితుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ బాలింతలు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రాలను తప్పకుండా వినియోగించాలని వాటితో పాటు కచ్చితంగా తీసుకోవాలని, అలాగే ఆరు సంవత్సరాల లోపు అందరికీ ప్రతినెల బరువులు ఎత్తులు అంగన్వాడి కేంద్రంలో సూచించి వారి యొక్క పోషణస్థితిని తెలుసుకోవాలని సూచించారు. లోప పోషణతో ఉన్న పిల్లలను తప్పకుండా ప్రాథమిక ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాలి.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏపీఎం భాషపాక చంద్రశేఖర్



అక్షిత న్యూస్,మాడ్గులపల్లి

వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఐకెపిల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు కాంటాలను వేగవంతం చేసి ఎప్పటికేప్పుడు ఎగుమతి చేయాలని ఐకెపి ఎపిఎం భాష పాక చంద్రశేఖర్ అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలం చిరుమర్తి,ఆగామోత్కూరు,గుర్రప్పగూడెం గ్రామాలలో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ధాన్యంకొనుగోలువిషయం నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి అలసత్వం వహించినట్లాయితే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ సీసీ లు, సిబ్బంది నాగయ్య, సైదులు,రేణుక, ఉదయభాను, సోనియా తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత రక్షణకు కఠిన చట్టాలు చేయాలి

మిర్యాలగూడ ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :

ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఎంసీపీఐయు జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అమరత్వం పొందిన మహమ్మద్ గౌస్ నాలుగో వర్ధంతి సభ పోతుగంటి కాశి అధ్యక్షతన మిర్యాలగూడలో జరిగింది ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి సైదమ్మ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు లేని సమాజం రావాలని ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసిన కామ్రేడ్ గౌస్ కి జోహార్లు అర్పించారు దేశంలో నిరంతరం దళితుల మీద దాడులు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు భారత ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో దళితులు తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు పెత్తందారులు దళితుల మీద తీవ్రంగా రెచ్చిపోయి ద్వేషంతో కూడిన దాడులు చేస్తున్నారని గత రెండు దశాబ్దాలుగా గుజరాత్ రాష్ట్రంలో



దళితుల మీద దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు మహిళల భద్రత రక్షణకు కఠిన చట్టాలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటులో చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన సిఫారసును అమలు చేయాలని అన్నారు బడుగు బలహీనుల రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరం ప్రతిన పూణాలని ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు భరత్ మోహన్ నాయక్ ఆశీర్వాదం గురువయ్య జ్యోతి కమలమ్మ సాలమ్మ మల్లేష్ రవీందర్ సందీప్ లాలు నాయక్ స్వర్ణమ్మ ఉప్పలమ్మ పాల్గొన్నారు




# పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చేయాలి



మిర్యాలగూడ ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :

భూముల రిజిస్ట్రేషన్ శాఖలో పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డాక్యుమెంట్ రైటర్స్ శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ పద్ధతిలో వేలాది మంది డాక్యుమెంట్ రైటర్స్ భృతి కోల్పోతారని ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. డాక్యుమెంట్ రైటర్స్ ఎన్నో సంవత్సరాలుగా ఎలాంటి వేతనాలు లేకుండా పని చేస్తున్నారని వారిని దళారులు అని పేర్కొనడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రైటర్స్ రాంగోపాల్, వాజిద్ హుస్సేన్, ఎస్కే జహంగీర్, సురేందర్ రెడ్డి, పరమేష్, మధుకర్, చక్రవర్తి, రియాజ్, వెంకటప్పరెడ్డి, అబ్రహాం, శ్రీనునాయక్, జానకిరాములు పాల్గొన్నారు.

# ఆలగడపలో పోషణ పక్షం



మిర్యాలగూడ, ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆలగడప సెక్టార్ లోని ఆలగడప 3 అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ మమత ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకి పెద్దవారు అయినా కూడా కూల్ డ్రింక్స్ జంక్ ఫుడ్ తీసుకోకూడదని అంగన్వాడి టీచర్ మణెమ్మ అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్కే సైదారి అరుణ ఏఎన్ఎం లో భవాని ,కృప, ఆశా లు, అంగన్వాడి హెల్పర్లు ప్రద్యుమ్న ,సరోజన, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమీనోద్దిన్ షా దర్గా లో హుండీ చోరీ

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణంలోని కడవేరుగు రోడ్డు మార్గంలో ఉన్న అమీనోద్దీన్ షా దర్గా లో ప్రతిరోజు ఎండి.హర్షద్ మోబిన్ అనే వ్యక్తి రోజువారి లాగా శనివారం కూడా దర్గా శుభ్రం చేయడానికి అక్కడికి వెళ్లి చూసేసరికి, హుండి తాళం పగులగొట్టి దొంగతనం చేసినట్లు ఉన్నది. దర్గా మీద ఉన్న చాదరులు చిందర వందరగా పడి ఉన్నాయి. ఇట్టి విషయాన్ని హర్షద్ మోబిన్ అనే వ్యక్తి మజీద్ కమిటీ సెక్రటరీ కి తెలుపగా, వెంటనే సెక్రటరీ దర్గా వద్దకు చేరుకొని పరీక్షించి చూసినారు. గుర్తుతెలియని వ్యక్తి దొంగతనం జరిగిన విషయాన్ని మజీద్ సెక్రటరీ చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, ఎస్సై కి పూర్తి వివరాలు తెలుపుతూ హుండీలో దాదాపు 10 వేల నుండి 15 వేల రుపాయలు ఉంటాయిని తెలిపారు. గత సంవత్సరం (2024) లో కూడా దర్గా వద్ద ఉన్న హుండీ మొత్తం ఎత్తుకెళ్ళడం జరిగిందని, ఈ సారి కుడా ఉండిని పగులగొట్టి చోరికి పాల్పడ్డారని తెలిపారు. పట్టణంలో దర్గా మరియు ఇతర ఆలయాల్లో కూడా వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా, దోపిడీకి పాల్పడిన వారిని పట్టుకుని కఠినమైన శిక్షలు విధించాలని ఎస్సైని కోరినట్లు తెలిపారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



వార్త 8లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 20 ఏప్రిల్ 2025 పేజీలు : 8

# లక్పతి నాయక్ ఆశయ సాధనకు కృషి

విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయడం అభినందనీయం

ఎమ్మెల్సీ శంకర్ నాయక్



వార్త 2లో



## పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోయిన వేణు

వార్త 8లో



## సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

వార్త 8లో

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీని అరెస్టు చేసిన హైదరాబాద్ అఫ్జల్ గంజ్ పోలీసులు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

హైదరాబాద్ లోని ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కార్యాలయం నందు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై అన్యాయమైన ఛార్జ్‌షీటు వేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో పాల్గోన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ని అఫ్జల్ గంజ్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# జర్నలిస్టులకు అండగా వడ్డేపల్లి

జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం

తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత

అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్




వార్త 2లో



## ఆర్మూర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

వార్త 8లో

# జర్నలిస్టులకు అండగా వడ్డేపల్లి

## జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం

## తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత

## అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**

నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు( రాజేశ్వరరావు ) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంత మాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్పతి నాయక్ ఆశయ సాధనకు కృషి

## విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయడం అభినందనీయం

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి :**

రిటైర్డ్ ఎంఇఓ లక్పతి నాయక్ ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో పానుగోతు లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 60 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించబడిన టాలెంట్ టెస్టులలొ ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సామాజిక బాధ్యతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొందిన, ఉన్నత విలువలు కలిగిన చిరస్మరణీయ వ్యక్తి లక్పతినాయక్ అని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ఇచ్చి ఉన్నత విద్య వైపు మళ్ళించడం అభినందనీయమని, సేవలు విస్తృతపరిచి గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ముందుకు పోవాలని పేర్కొన్నారు. మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ బాల్య స్నేహితుడు లక్పతినాయక్ ఆశయాలను సజీవంగా ఉంచుటకు కుటుంబ సభ్యులు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందించడం ఆదర్శనీయమని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి.సక్రు నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో గురుకులాలలో మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో సీట్లు



ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ బాబురావు నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, లావూరి వెంకన్న, రవి నాయక్, పానుగోతు లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోపీనాథ్, పాలు గోతు అజయ్ విజయ్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, హనుము పాల్గొన్నారు.



# డా.తిప్పర్తి యాదయ్యకు పదోన్నతి

## సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా డా.తిప్పర్తి యాదయ్య

## యాదయ్యకు ఘన సత్కారం




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైద్రాబాద్ హయత్ నగర్ కమిషనర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న డా.తిప్పర్తి యాదయ్యను సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని అధికారులు, సిబ్బంది తో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు,డా. తిప్పర్తి యాదయ్యను పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ హయత్ నగర్ కమిషనర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పించడం పట్ల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ తోపాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతితో వృత్తి పట్ల తన బాధ్యత మరింతగా పెరిగిందని భావించి ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్ సింగ్, సూపరింటెండెంట్ లు మహేందర్,విక్రమ్,సుధాకర్ రావు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ల తోపాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి


**రాయపర్తి అక్షిత ప్రతినిధి**




ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రాయపర్తి మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు అన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు సోమవారం 21వ తేదీన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమం లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొంటారని, ఈ జాబ్ మేళాకు 100 పైగా కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి కంపెనీలు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమా అర్హత గల 18 సంవత్సరాల పైబడిన వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9963921238, 9704967653 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు, యూత్ నాయకులు చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, అయిత రవి, గారె నరేష్, ఎండి యూసుఫ్, కోల శ్రీకాంత్, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఈదురు గాలులు... వడగండ్ల వర్షం...ఆందోళనలో రైతన్నలు....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంతో పాటు... జిల్లాలోని అన్ని మండలాలలో శనివారం సాయంత్రం సుమారు 5 గంటల నుండి 6 గంటల వరకు ఈదురు గాలులు... వడగండ్ల వర్షంతో... రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను... చేతికొచ్చే సమయానికి ఈదురు గాలులు వడగండ్ల వర్షంతో.... రైతుల తీవ్ర నష్టాన్ని చేకూర్చుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోసిన ధాన్యం కుప్పలపై పరదలు కొట్టుకుపోయి... ధాన్యమంతా ముద్దయిపోయిందని. ..రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పలు గ్రామాల రైతులు అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దర్గా నూతన కమిటీ ఎన్నిక



### నూతన అధ్యక్ష కార్యదర్శులు బాబా షర్ఫుద్దీన్,బల్మూరి వెంకటయ్య ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

**డిండి / అక్షిత ప్రతినిధి :**

డిండి మండల కేంద్రంలోని శ్రీ హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపోద్దివ్ దర్గా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతులైన శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా షర్ఫోద్దిన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. దర్గా కమిటీ అధ్యక్షులుగా బాబా షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బల్మూరి వెంకటయ్య తోపాటు ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ కడియం కావ్య

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన జిలకర బిక్షపతి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం వరంగల్ ఎంపీ కడియం కావ్య మృతుడి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బత్తిని రాజ్యలక్ష్మి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఎనగందుల మురళి రెంటాల గోవర్ధన్ రెడ్డి మాందాటి సుదర్శన్ రెడ్డి మాదారపు అశోక్ ఆకుల సురేందర్ రావు ఎండి నయీమ్ ఎండి ఖదీర్ సోమేశ్వర్ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెట్ల సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన

**డిండి / అక్షిత ప్రతినిధి :**



డిండి మండల కేంద్రములోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో శనివారం పి ఎమ్ శ్రీ పథకంలో బాగంగా యూత్ ఎకో క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. నారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చెట్లను సంరక్షించే బాధ్యతను అలాగే పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని చెట్లను పెంచడం వల్ల వచ్చే ఉపయోగం,చెట్లను కాపాడితే వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఎంతో ఉన్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో ఉన్న రావి చెట్టు కు యూత్ ఎకో ప్రోగ్రాం ఇంచార్జీ డా, శ్యాంసుందర్ పచ్చని రెబ్బణ కట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు చేత రాఖీ లను కట్టించి చెట్ల సంరక్షణ మనందరి బాధ్యత అని విద్యార్థులకు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి,డా శ్యాం సుందర్, శ్రీలత,రమా,జగన్నాద్ ,వేంకటేశ్వర్లు, విజయ్, చెన్నయ్య,రవి, బాలకృష్ణ, సోమయ్య,పిడి రవి, సందీప్, రాజు, శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డా.తిప్పర్తి యాదయ్యకు పదోన్నతి

### సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ డా.తిప్పర్తి యాదయ్య యాదయ్య ఘన సత్కారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైద్రాబాద్ హయత్ నగర్ కమిషనర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న డా.తిప్పర్తి యాదయ్యను సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని అధికారులు, సిబ్బంది తో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు,డా. తిప్పర్తి యాదయ్యను పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ హయత్ నగర్ కమిషనర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పించడం పట్ల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ తోపాటు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతితో వృత్తి పట్ల తన బాధ్యత మరింతగా పెరిగిందని భావించి ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్ సింగ్, సూపరింటెండెంట్ లు మహేందర్,విక్రమ్,సుధాకర్ రావు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ల తోపాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం...!

## రైతులు అధైర్యపడద్దు...!!

## రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలి...!!!

## ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు...!!!!

## ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై రైతులకు అవగాహన కల్పించాలి....!!!!!

## ధాన్యం కొనుగోళ్లపై జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని, ప్రతి ధాన్యం



గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం, రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, రైతుల చిరునామా, ఫోన్ నంబరులను సరైన విధంగా నమోదు చేయాలని, అధిక సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల దృష్ట్యా వాతావరణానికి అనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు ముందుగానే చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఐకేపీల ద్వారా (114), ప్రాథమిక సహకార సంఘాల ద్వారా (67)తో మొత్తంగా (181) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు (1,493) రైతుల వద్ద (8091) మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అలాగే (85) మంది రైతుల నుంచి (305) మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అదే విధంగా (1,408) రైతుల వద్ద (7786) మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు



వివరించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో మొత్తం (4,200) టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో రా రైస్ మిల్లులు (42), బాయిల్డ్ రైస్ మిల్లులు (18)తో మొత్తంగా (60) రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని, మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డీపీసీ అధికారులు టీంల వారీగా ఒక మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి, అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం, విక్రయాలు, అకాల వర్షాలపై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరిగే విధంగా, ఎక్కడా కూడా ఎటువంటి సమస్య తలెత్తకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తనిఖీ చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం.. జిల్లాలోని ఎంపిడిఓలు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు,

జిల్లాలోని అన్ని రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులుసందర్శించి, పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రైతులతో మమేకమై మాట్లాడారు. ఏమైనా కోతలు జరిగాయా?కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయ్యా? అని అడుగగా, రైతులు స్పందిస్తూ.. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, డి ఏం సివిల్ సప్లైహతీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల విరాళం అందజేత...

## పడమటి కేశవపూర్లో దైవభక్తిని చాటుకున్న... సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్...

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి 50 వేల విరాళం...

## మల్లన్న దేవాలయానికి 50వేల విరాళం...

**జనగామ/ బచ్చన్నపేట/ పడమటి కేశవాపూర్, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటికేశవపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి... 50 వేల రూపాయలు విరాళంగా (చెందగా) ఇచ్చిన జంగిటి విద్యనాథ్... అదేవిధంగా పడమటికే షాపుల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న గుడి నిర్మాణానికి 50 వేల విరాళం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆపదలో ఆదుకున్న వ్యక్తి సామాజికవేత్త జంగిటివిద్యనాథ్ ఒకరు... నిరుపేద పేదింటి కుటుంబాలకు పుస్తె మట్టెలు... చనిపోయిన నిరుపేద కుటుంబాలకు డబ్బులతో సహా... దశదినకర్మలకు బియ్యం అందజేత... ఆపదంటే నేనున్నా... అనే ధైర్యాన్నిచ్చే జంగిటివిద్యనాథ్... గౌడ సంఘ సభ్యులు... యాదవ సంఘ సభ్యులు... పడమటికే షాపూర్ వాస్తవ్యులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిద్దల



రమేష్, చల్ల సంతోష్ రెడ్డి, నరసింహా యాదవ్, అయిలయ్య గౌడ్, మల్లయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, ప్రసాద్ గౌడ్, రమేష్ గౌడ్, హరి గౌడ్, గౌడ సంఘం సభ్యులు... యాదవ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల స్వాములు, నరసింహా యాదవ్, ఎర్రోళ్ల శివ యాదవ్, తుప్పుడు రాములు యాదవ్, తప్పుడు బాలయ్య యాదవ్, సింగారి రాజయ్య యాదవ్, ముదోల్ల బాలమల్లు యాదవ్, రాజు యాదవ్, యాదవ సంఘం సభ్యులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిది

వరంగల్, అక్షిత బ్యూరో:
రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ మాట్లాడుతూ దేశాన్ని కులమతాలుగా విభజించి పాలిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ దేశ ప్రజలను సమైక్యపరిచేందుకే రాహుల్ గాంధీ భారత్ జూడో పాదయాత్ర నిర్వహించారని అన్నారు.



కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ల్యాగల బిక్షపతి, ఆర్మూర్ కుమార్, పిట్ట నగేష్, ఓర్సు అంజయ్య, డాక్టర్ రవికుమార్, ఉబీది సారంగం, డాక్టర్ రాజేందర్ యూత్ నాయకులు కస్తూరి భరత్, శైజాది, ఏలేంద్ర, త్రివేణి, యాదమ్మ, డివిజన్ నాయకులు, వివిధ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీసీలంత ఏకమవ్వాలి హక్కుల సాధనకు ఉద్యమించాలి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

శనివారం బీసీ మేధావుల ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రంగశాయిపేట గ్రౌండ్‌లో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శెంకేషి వేణు అధ్యక్షత వహించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ మేధావుల ఫోరం వరంగల్ జిల్లా సమన్వయకర్తలు మండల పరశురాములు,ధర్మపురి రాజగోవిందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య ఉద్యోగాల్లో అమలుకు సంబంధించిన చట్టాన్ని తాత్కాలికంగా అమలు చేయడం హర్షణీయం అన్నారు. కానీ ఈ రిజర్వేషన్లకు శాశ్వత హోదా కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింపజేసి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్‌లు, నామినేటెడ్ పదవుల్లో బీసీ సమాజానికి అనుగుణంగా వాటా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి సమగ్ర అభివృద్ధి కోసం పాలనా వ్యవస్థలో న్యాయమైన ప్రాతినిధ్యం అవసరమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు పేరుమండల మధు, కన్నయ్య, నరసింహరావు, రమేష్ బాబు, డా. శాంబమూర్తి బీసీ మేధావులు, పాల్గొన్నారు.

# రైతు పట్ల ఇంత నిర్లక్ష్యమా...

## పట్టించుకోని వ్యవసాయ అధికారులు...

**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**



నంగునూర్ మండలంలో నీ రైతులు యాసంగి పంటకు ఈసారి పడరాన్ని పాట్లు పడుతున్నారు. మొన్నటివరకు మైసంపల్లి, తిమ్మాయి, నర్మెట వెంకటాపురం రాజగోపాల్పేట మొదలైన గ్రామాలలో త్రివమైన రాళ్ల వర్షం వచ్చి తీవ్రంగా రైతులు నష్టపోయారు. మిగిలిన వరి చేనులను కోసి వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే తూ తూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు కేంద్రం లో రైతులు నానా అవస్థలు పడుతుంటే పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ అధికారులు. కొన్ని గ్రామాలలో కొనడం ఇంతవరకు ప్రారంభించలేదు. పాలమకుల కోపరేట్ క్రింద మండలో మొత్తం 13 సెంటర్స్ ఉండగా 66రైతుల నుండీ 3200 క్వింటాళ్ల వడ్లను కొనుగోలు చేశారు. మిగిలిన సెంటర్లను ఐకెపి వాళు నడిపిస్తున్నారు. సెంటర్లు ప్రారంభించిన నుండి ఇప్పటివరకు చూస్తే వీళ్ళు కొనుగోలు చేసిన ధాన్యం తక్కువే వాతావరణం గంట గంటకు మారుతుంది రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు? అధికారులను అడిగే రాజకీయ నాయకులు లేరా? రైతుల పట్ల నిర్లక్ష్యత వహించకుండా ఇప్పటికైనా ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో వడ్లను కొని రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని పదేపదే వేడు కుంటున్నారు.నాయకులను,అధికారులను వివిధ గ్రామాల రైతులు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే...రైతులు కొనుగోలు చేపట్టాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) రోహిత్ సింగ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రైతులు ఆయా గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించు కోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని లింగాల ఘనపురం, బచ్చన్నపేట, రఘునాథపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేపట్టాలన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చిటకోడూర్ గ్రామానికి సంబంధించి ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రానికి పైన తెలిపిన మండలాల్లోని గ్రామాల రైతులు ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కానీ ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని. కావున తమ గ్రామ సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ రైతులను కోరారు.



# విద్యార్థినుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని గట్లమల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి సూచించారు .గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్యదశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చక్కటి క్రమశిక్షణ అంకితభావంతో చదివి జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బత్తుల రాణి మాట్లాడుతూ విద్యార్థులు టీవీ మొబైల్ ఫోన్ వంటి ప్రసార మాధ్యమాలకు మరియు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చక్కగా చదువుకొని తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చాలని సూచించారు. ఐదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో తాము ఎన్నో విషయాలను నేర్చుకున్నామని ఉపాధ్యాయులు ఎంతో ఆత్మీయతతో తమకు విద్యాబుద్ధులు నేర్పించారని, ఎన్నో అనుభవాలను అనుభూతులను పాఠశాలను మరియు ఉపాధ్యాయులను జీవితకాలంలో మరచిపోలేమని, పాఠశాలను విడిచి వెళ్లడం తమకు చాలా బాధకరంగా ఉందన్నారు.ఆత్మీయ వీడ్కోల్ సమావేశంలో విద్యార్థులు చక్కని ఆటపాటలతో అలరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గడీల శ్రీకాంత్, అన్నపూర్ణ, లావణ్య మరియు శృతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలుకు చర్యలు







## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే తెలంగాణ,తెగించి కొట్లాడితేనే జర్నలిస్టులకు ఫలితాలు సాధ్యం

## ఆరవ రోజు కొనసాగుతున్న వరంగల్ తూర్పు జర్నలిస్టుల రిలే నిరాహారదీక్షలు

## సంఘీభావం తెలిపిన వివిధ సంఘాల నేతలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వ హయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జర్నలిస్టులకు అందించే వరకు పోరాటం ఆపేది లేదని రెండు రోజులు చూసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రజా సమస్యలు ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వాల కన్నులు తెరిపించే జర్నలిస్టులకే ఈ రకమైన పరిస్థితి దాపురిస్తే ఇక సామాన్యుల పరిస్థితి నోరులేని వాళ్ళ పరిస్థితి కనీసం తమ సమస్యలు చెప్పుకోలేని వారి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏ రకంగా ఉన్నదో చెప్పవలసిన అవసరం లేదని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకురాలు నళిగంటి రత్నమాల కెవిపిఎస్ నాయకుడు ఆరూరి కుమార్ వివిధ ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి ఉద్యోగ కార్మిక కర్షక పౌర ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు దేశాయిపేటలో నిర్మించిన జర్నలిస్టు కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి జర్నలిస్టులకు ఇవ్వని కారణంగా జర్నలిస్టులు చేస్తున్న నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరాయి ఈ సందర్భంగా విచ్చేసిన పలు సంఘాల నేతలు మాట్లాడుతూ తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వర్కింగ్ జర్నలిస్టులు అర్హత కలిగిన వారికి అందించి శిథిలావస్థలో ఉన్న ప్రజాధనంతో నిర్మించిన ఇండ్లను తక్షణమే అందించి మరమ్మత్తులు చేయించాలని లేనట్లయితే పోరాటం ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులందరినీ ఐక్యం చేసి అన్ని జిల్లాల్లో పోరాటం ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.




# భాగ్యలక్ష్మి కాలనీలో ప్లాట్ కబ్జాలపై కలకలం

## హైకోర్టు స్టేటస్‌కో ఆదేశం, చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ కు వినతి

**అక్షిత న్యూస్ / కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం, సుభాష్‌నగర్‌లో భాగ్యలక్ష్మి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ



కాలనీలో ప్లాట్ కబ్జా ఘటనలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ప్లాట్ నెం.343 (సర్వే నెం. 238/2, 239/1, 239/2) వద్ద అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు డి.యాదగిరి తెలిపారు. ఇది ఇతరులకు చెందిన స్థలమని, తాము పలుమార్లు %+ఎవీజ% అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడంతో యాదగిరి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారణ చేసిన తెలంగాణ హైకోర్టు, ఏప్రిల్ 17న రిట్ పిటిషన్ నెం.11833/2025 మేరకు వివాదాస్పద స్థలంలో ప్రస్తుత పరిస్థితిని నిలబెట్టేలా స్టేటస్‌కో కొనసాగించాలని ఆదేశించింది. అయితే, ఈ ఆదేశాలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండడంతో, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డి.యాదగిరి కుత్బుల్లాపూర్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ నర్సింహాను కలిసి వినతిపత్రం సమర్పించారు. హైకోర్టు ఆదేశాలను అమలు పరచడంలో మునిసిపల్ అధికారులు చొరవ చూపాలని, ప్లాట్ కబ్జాలను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భద్రత మరియు శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# క్షత్రియ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం.

## జేఈఈ మెయిన్స్ 2025 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్షత్రియ జూనియర్ విద్యార్థులు



**అక్షిత ప్రతినిధి ఆర్మూర్:**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ రెండవ సెషన్ ఏప్రిల్- 2025 ఫలితాలలో క్షత్రియ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినారు. కళ్లెం వివేక్ రెడ్డి, తండ్రి కళ్లెం మల్లేష్ , అప్లికేషన్ నెం. 250310090278 98.09పర్సన్టైల్ తో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు ఇంతే కాకుండా ఎం గంగ ప్రసన్న ఏ రాజేందర్ బి అజయ్ కుమార్ ఎం పవన్ జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సాధించాలని కోరారు

# మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట మండలం పిల్లలమర్రి లోని పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ సెంటర్ ద్వారా 3200 క్వి%శీ%టాల ధాన్యం ను మిల్లులకి ఎగుమతి చేశామని పేర్కొన్నారు. రమావత్ రవీందర్, రమావత్ రాములకి చెందిన ట్రక్ షీట్ లను పరిశీలించారు.రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొని రావాలి...రైతులు తాలు లేకుండా తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకొని రావాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం నాగారం మండలం డి కోత్తపల్లి గ్రామంలో శివలింగ ఎం ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ తూకం వేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు. తూకం లో ఎలాంటి తేడా లేకుండా చూసుకోవాలని అన్నారు.బెల్లి వీరయ్య అనే రైతుకి చెందిన వడ్ల తేమ శాతం పరిశీలించారు.తదుపరి నాగారం లోని వాసవి రైస్ మిల్లు తనిఖీ చేశారు. మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ పద్మ,సెంటర్ ఇంచార్జి లు నాగరాజు, వీరయ్య పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన మహిళా హెూంగార్డ్ ను సత్కరించిన సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హెూం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఆటో డ్రైవర్లకు న్యాయం



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగిందని బి ఆర్ టి యు ఆటో యూనియన్ అధ్యక్షులు కుర్రి సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈనెల 27వ తారీకు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు 10116/-రూపాయల చెక్కును మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రమాదంలో చనిపోతే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆటో యూనియన్లకు 5 లక్షల ప్రమాద బీమా వచ్చేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు లక్షల ప్రమాద బీమా రావడం లేదని, ఐదు లక్షల ప్రమాద బీమా రెన్యువల్ చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఫ్రీ బస్సు అని పెట్టి ఆటో కార్మికుల కడుపు కొట్టారని అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఈనెల 27న భారీ బహిరంగ సభకు తరలి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ టియు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఎస్కె జాన్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు గూండా వెంకన్న, తండు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరుమళ్ళ లింగయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, గుణగంటి వెంకన్న, నరసయ్య, పబ్బు వెంకన్న, పాండు, ఎస్.కె గౌస్ పాష, బొమ్మగాని కృష్ణ, దుర్గం అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ ని విజయవంతం చేయండి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశం జరగబోతుంది.ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని 25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా.కేవి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేసారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫాల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్ పెళ్ళూరి విజయ్ కుమార్ రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కామని అనంతలక్ష్మి స్వరూప ధనలక్ష్మి జయ పద్మ మేరీ యాకలక్మీ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజా ప్రభుత్వం పాలనకు నిదర్శనమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం మంత్రి కొండా సురేఖ హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కి విన్నవించగా మంత్రి విని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ భరోసానిచ్చారు.



# పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోయిన వేణు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామ జిల్లా పరిషత్ స్కూల్లో ఉపాధ్యాయుగా పనిచేస్తున్న మల్లు పురుషోత్తమరావు పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి నరేష్ పతనపు నాగయ్య బోయిన రేణుకా రావు గాలం వీరబాబు దేగల రోశయ్య పగిడి పత్తి బ్రహ్మం బోయిన వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూరులో శనివారం సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. వివిధ హిదాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

**అక్షిత ప్రతినిధి ఆర్మూర్:**

ఆర్మూర్ మున్సిపల్ లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి శనివారం నాడు 4వ వార్డు పెర్కిట్,24వ వార్డ్ మామిడిపల్లి, 26, 27రాజారాం నగర్,35వ వార్డ్,33వ వర్డ్,13వ వార్డ్ లలో జెయింట్ కలెక్టర్ అంకిత్ ,మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి వార్డులలో తిరిగి పలు సమస్యలను ప్రజలకు అడిగి తెలుసుకోవడం జరిగింది, మామిడిపల్లి లో గల ప్రభుత్వ భూమిని వెంటనే హద్దులు గుర్తించి పార్కుగా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు, రోడ్లపై మురుగునీరు పారకుండా జాగ్రత్త వహించాలని మునిసిపల్ అధికారులకు ఆదేశించడం జరిగింది, ఇటీవల కేటాయించిన నిధులను సమస్యలు ఎక్కువగా ఉన్న వార్డులలో ఉపయోగించాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమృత్ 2.%వా% మంచి నీటి పథకం ద్వారా హౌసింగ్ బోర్డ్ కాలనీలో నీళ్ల ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది గతంలో వదిలిన 10% ల్యాండ్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కాలనీవాసులదేనని పెర్కిట్ చెరువులో గతంలో ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాలను దొంగలించడంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని వాటిని అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని 15 రోజులకు ఒకసారి వార్డులలో తిరుగుతానని అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-500 రూపాయల బోనస్ తో పెరిగిన సన్న బియ్యం సాగు**

**-సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట**

**-రఘునాథపాలెం మండలంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోలీసు కమీషనర్ సునీల్ దత్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు. పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు -పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణం బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు డ్రైయిన్ల నిర్మాణం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే భూభారతి .. ఎమ్మెల్యే

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భూభారతి పై అవగాహన సదస్సులో ముఖ్య అతిథి గా విచ్చేసి ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి జిల్లా ఆదనపు కలెక్టర్ రాంబాబు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని రాక్షస ప్రభుత్వం నిరుపేద రైతుల ప్రజల భూములను ధరణి పేరుతో అక్రమంగా కొల్లగొట్టి రాష్ట్రంలో నైజాం ప్రభుత్వాన్ని కొనసాగించిందని అన్నారు. రైతుల భూములను లాక్కొని ఆ పార్టీ నాయకులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని అని చెప్పారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూమిని కొల్లగొట్టిన ఘనత కేసిఆర్ కుటుంబానికే దక్కిందని అని చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎదురు తిరిగి ఓటు ద్వారా పడగొట్టారని అన్నారు. రాష్ట్రంలో వారి అరాచకాలు అరాచక పాలను అంతమొందించి ప్రజాస్వామ్య పాలనకు ఓటు అనే ఆయుధంతో అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోనియా గాంధీ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తూ ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం వారి క్షేమం కోసమే ధరణి రద్దుచేసి భూబారతి ని తీసుకువచ్చారని అన్నారు. ఈ భూభారతిలో రైతులు హక్కులను వారికున్న భూమిని పొందుపరిచి వారి ఏవైనా తప్పులు దొరికే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి వారి హక్కులను పొందవచ్చునని చెప్పారు. గతంలో ఈ అవకాశం లేదని అని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలోనే భూ సమస్యలను పరిష్కరించాలని ఉండే కానీ నేడు అందుకు విరుద్ధంగా ధరణి రద్దు చేసి భూభారతి ద్వారా తాహాసిల్ కార్యాలయంలోనే సంబంధించిన ఫిర్యాదులు పరిష్కరిస్తున్నరని అన్నారు . ఈ కార్యక్రమానికి అధికారులతో పాటు న్యాయవాదులు న్యాయ సేవా అధికార సంస్థలు స్వచ్ఛంద సంస్థలు కూడా రైతులకు ప్రజలకు సలహాలు ఇవ్వవచ్చునని అని చెప్పారు. సంక్షేమ పాలనలో సంక్షేమ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు రుణమాఫీ సన్న బియ్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు చేస్తూ ప్రజా అబిమానాన్ని చురకొన్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, రాష్ట్ర వ్యవసాయ సహకార కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల తాసిల్దార్ హరి ప్రసాద్ ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏల్సోజు చామంతి నరేష్, పి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, ఎంపీడీవో లాజర్, ఏవో నాగేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ షేక్ జాన్ మమ్మద్ తో పాటు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

